# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

మంగళవారం, జనవరి 2, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వ్యవసాయ కార్పొరేషన్ల ఎండీల మార్పు!

**ఆయా పోస్టుల్లో ఐఏఎస్‌లను నియమిస్తామన్న సీఎం**

**ముఖ్యమంత్రి ప్రకటనతో అధికారుల్లో చర్చ**

**గతంలో కార్పొరేషన్లకు ఐఏఎస్‌లే అధిపతులు**

**హైదరాబాద్:** రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు ఐఏఎస్‌లను ఎండీలుగా నియమిస్తామంటూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో వ్యవసాయ కార్పొరేషన్ల ఎండీల్లో గుబులు నెలకొంది. మరోవైపు కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వ్యవసాయ శాఖలో కొందరు అధికారులు మారతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సంక్రాంతికి ముందుగానే లేదా ఆ వెంటనే కార్పొరేషన్ల ఎండీలు, జనరల్ మేనేజర్లు మారే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తనకు గతంలో తెలిసిన, సమర్థులైన అధికారులను ఆయా పోస్టుల్లో నియమించవచ్చని - మిగతా 2వ పేజీలో

## కొత్త ఏడాదిలో 'కమలం' కొత్త ఆశలు

**10 ఎంపీ సీట్లు లక్ష్యంగా కార్యాచరణ**

**గెలుపు గుర్రాల కోసం అన్వేషణ**

**నలుగురు సిట్టింగ్‌లు మినహా, మిగతా స్థానాల్లో సర్వేల ఆధారంగానే టికెట్లు!**

**హైదరాబాద్:** నూతన సంవత్సరంలో రాజకీయంగా తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర బీజేపీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త ఏడాది ప్రథమార్ధంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందన్న జాతీయ నాయకత్వం అంచనాలతో రాష్ట్ర పార్టీలో ఉత్సాహం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఎదురైన నిరుత్సాహాన్ని అధిగమించి, లోక్‌సభ ఎన్నికల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే దిశలో ముందుకెళ్లాలని - 2వ పేజీలో

## ఇక అన్ని స్కూళ్లలో 'ఫేషియల్ రికగ్నిషన్'

**ప్రభుత్వ పాఠశాలల్లో పథకాలన్నిటికీ ఇదే ఆధారం**

**ఆదేశాలు జారీ చేసిన విద్యా శాఖ**

**క్షేత్రస్థాయిలో సమస్యలున్నాయంటున్న టీచర్లు**

**హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో ఇక నుంచి పూర్తి స్థాయిలో ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి తాజాగా అన్ని స్కూళ్లకు పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. దీనివల్ల హాజరు విధానంలో అక్రమాలకు ఆస్కారం లేకుండా చేయాలని భావిస్తున్నారు. దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందించారు. కాగా, ఈ హాజరు విధానం ద్వారానే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్, పాఠ్యపుస్తకాలు - మిగతా 2వ పేజీలో

# ఫార్మాసిటీ స్థానంలో 10 ఫార్మా విలేజ్‌లు

- 'ఎయిర్‌పోర్టు మెట్రో'నూ రద్దు చేయం.. అత్యధిక ప్రాంతాలను కలిపేలా మారుస్తాం
- సంక్రాంతిలోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ
- ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లేవారి కోసం సింగిల్ విండో వ్యవస్థ
- ప్రతి వంద పడకల ఆసుపత్రికి అనుబంధంగా నర్సింగ్ కళాశాల
- రాష్ట్రంలోనూ అడ్వయిజరీ కౌన్సిల్ ఏర్పాటు
- ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** ప్రజాధనంతో ఏర్పాటుచేసే ప్రతి వ్యవస్థ ప్రజలకు పూర్తిగా ఉపయోగపడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ అభిమతమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఫార్మాసిటీ, ఎయిర్‌పోర్టు మెట్రో రైలు ప్రాజెక్టులను రద్దు చేయడం లేదని చెప్పారు. పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేలా వాటిలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి పని, ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడేలా చూడటం తమ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలు, వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు. రాష్ట్రంలో పది నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. గల్ఫ్ సహా విదేశాల్లో ఉపాధి పొందాలనుకునేవారి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాళేశ్వరం, గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు.. రాష్ట్రానికి ఆస్తి కాదని, భారమేనని అభిప్రాయపడ్డారు. సంక్రాంతిలోపు రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేకపోయినవారికి, పార్టీకి అంకితభావంతో పనిచేసేవారికి నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. బుధవారం జరిగే పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఈ పదవుల అంశంపై చర్చిస్తామన్నారు. అనంతరం పార్టీ అధిష్ఠానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సచివాలయంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "రాష్ట్రంలో ఫార్మాసిటీ స్థానంలో 10 ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేయనున్నాం. జాతీయ రహదారుల వెంట ఎయిర్ పోర్టుకు అనుసంధానం ఉండేలా ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య ఇవి రూపుదిద్దుకుంటాయి. వంద శాతం కాలుష్యరహితంగా ఉండే పరిశ్రమలతో పాటు వాటిలో పనిచేసేవారి నివాస సముదాయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, వినోద(ఎంటర్‌టైన్‌మెంట్) విభాగాలు సహా అన్నీ ఫార్మా విలేజ్‌లో ఉంటాయి. ఒక్కో ఫార్మా విలేజ్ రెండు వేల నుంచి మూడు వేల - మిగతా 2వ పేజీలో

## ప్రజాపాలన తర్వాత నామినేటెడ్‌పై ఫోకస్

**ఆరో తేదీ తర్వాత కసరత్తు పూర్తి చేయనున్న సీఎం**

**ఆ తర్వాత అధిష్టానం వద్దకు జాబితా..**

**సంక్రాంతిలోపు ప్రకటన**

**పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులని స్పష్టీకరణ**

## డ్రగ్స్ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

**ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ మాదిరిగా పూర్తిస్థాయిలో పనిచేసేలా టీఎస్ నాబ్**

**ఇందుకు 301 మందితో దర్యాప్తు విభాగం**

**ఇక్కడ పంట తక్కువ.. వినియోగం ఎక్కువ.. పాఠశాలలు, కళాశాలలపై ప్రత్యేక నిఘా**

**ఇతర రాష్ట్రాలతోనూ సమన్వయంతో పనిచేస్తాం**

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**




## పారిశుద్ధ్య కార్మికులతో కేటీఆర్ భేటీ

**తెలంగాణ భవన్‌లో సహపంక్తి భోజనం.. సెల్ఫీలు, ఫొటోలతో సందడి**

**హైదరాబాద్:** భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు సోమవారం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో వారికి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. కార్మికులతో ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. సెల్ఫీలు దిగారు. కాగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పారిశుద్ధ్య కార్మికులు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏళ్ల తరబడి చేస్తున్నా తమకు ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారమవుతోందని చెప్పారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకూ మెడికల్ లీవ్ సౌకర్యం ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారిశుద్ధ్య కార్మికులకు మూడు పర్యాయాలు వేతనం పెంచిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. సమస్యలను మేయర్ గద్వాల విజయలక్ష్మి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**నేతలు, కార్యకర్తల స్వాగతం:** నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్‌కు భారీ సంఖ్యలో - మిగతా 2వ పేజీలో





## హైదరాబాద్ నిషాన్.. నుమాయిష్

**83వ ప్రదర్శనను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కమలా నెహ్రూ పాలిటెక్నిక్‌ను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తామని వెల్లడి**

**నాంపల్లి:** నుమాయిష్.. 'హైదరాబాద్ నిషాన్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనేక మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. ప్రదర్శనకు మరిన్ని హంగులు జోడించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అధునాతన సాంకేతికతలు అభివృద్ధి చెందినా ఏ మాత్రం ప్రాధాన్యం తగ్గకుండా కొనసాగిస్తున్నారని ఆయన ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సామాజిక బాధ్యత కింద విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారని, ఇది ఎంతోమందికి స్ఫూర్తినిస్తోందన్నారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో - మిగతా 2వ పేజీలో

## సీట్ల కోసం గొడవ.. దారుణంగా కొట్టుకున్న మహిళలు



**సంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించగా.. దాదాపు బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. కూర్చునేందుకు సీట్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుండటంతో పలు చోట్లా గొడవలు - 2లో

## బైరి నరేష్ అడ్డగింత.. ములుగులో తీవ్ర ఉద్రిక్తత



**ములుగు:** ఏటూరు నాగారంలో ఇవాళ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. నాస్తి కుడు బైరి నరేష్‌పై అయ్యప్ప భక్తులు భగ్గుమంటున్నారు. అతన్ని అరెస్ట్ చేయాలని ఆందోళన చేపట్టారు. అందుకు కారణం.. బైరి నరేష్ వాహనం కారణంగా - 2లో

## కొత్త ఏడాదికి కిక్కేకిక్కు

**డిసెంబర్ 30న రికార్డు స్థాయిలో**

**రూ. 312 కోట్ల విలువైన లిక్కర్ విక్రయం**

**మూడురోజుల్లో అమ్మకాలు రూ.620 కోట్ల దాకా**

**హైదరాబాద్:** కొత్త ఏడాదికి లిక్కర్ కిక్కు బాగానే ఎక్కింది. కొత్త సంవత్సర వేడుకల ప్రారంభమయ్యే రోజుతోపాటు రెండు రోజుల ముందు నుంచీ ఏకంగా రూ.620 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్‌షాపులకు చేరింది. డిసెంబర్ 31న ఆదివారం సెలవుదినం అయినా, మద్యం డిపోలు తెరచి ఉంచగా, రూ.127 కోట్ల విలువైన మద్యం షాపులకు - 2లో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, జనవరి 2, 2024

## పారిశుధ్య కార్మికులతో కేటీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫొటోలు, సెల్ఫీలు దిగారు. సుమారు ఐదు గంటల పాటు తెలంగాణ భవన్‌లో గడిపిన కేటీఆర్ కార్యకర్తలను కూడా కలిశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులున్నారు. కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు రాజీవ్ సాగర్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, నగేష్, టీఆర్ఎస్వీ నాయకులు శ్రీకాంత్ గౌడ్, తుంగ బాలు, కాటం శివ తదితరులు కేటీఆర్‌ను కలిశారు.

## కొత్త ఏడాదిలో 'కమలం' కొత్త ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పించింది. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత పార్టీ విస్తరణకు అనువైన రాష్ట్రంగా తెలంగాణపై జాతీయ నాయకత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని భావించింది. కానీ ఆశించిన స్థాయిలో సీట్లు గెలవకపోవడంపై పార్టీ శ్రేణులను ఒకింత నైరాశ్యం చుట్టుముట్టింది. దీంతో ప్రస్తుతం దీనిని దూరం చేసే ప్రయత్నాల్లో రాష్ట్ర నాయకత్వం నిమగ్నమైంది. రాష్ట్రంలో 35 శాతం ఓటింగ్‌తో పది ఎంపీ సీట్లలో గెలవాలంటూ అగ్రనేత అమిత్ షా నిర్దేశించిన లక్ష్య సాధన దిశగా ముందడుగు వేస్తోంది.

**టికెట్ల కోసం తీవ్రమైన పోటీ:** నలుగురు సిట్టింగ్ ఎంపీలు జి.కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండి సంజయ్ (కరీంనగర్), అర్వింద్ ధర్మపురి (నిజామాబాద్), సోయం బాపూరావు (ఆదిలాబాద్)లను మళ్లీ బరిలోకి దింపాలని జాతీయ నాయకత్వం నిర్ణయించినట్టు సమాచారం. కాగా మిగతా 13 స్థానాల్లో టికెట్ల కోసం పార్టీ నాయకులు, తటస్థుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రతి సీటును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఢిల్లీ పెద్దలు గెలుపు గుర్రాల అన్వేషణలో పకడ్బందీగా వ్యవహరించాలని భావిస్తున్నారు. ఒక్కో సీటుకు ముగ్గురు లేదా నలుగురు ఆశావహులతో జాబితాను పంపించాలని ఆదేశించినట్టు సమాచారం. దీంతో ఆశావహులంతా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలను, ఢిల్లీ వెళ్లి జాతీయ పార్టీ ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

## ఇక అన్ని స్కూళ్లలో 'ఫేషియల్ రికగ్నిషన్'

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలన్నది విద్యాశాఖ ఆలోచన. అయితే, ఈ విధానాన్ని దాదాపు ఏడాదికిందటే ప్రవేశపెట్టినప్పటికీ ఇప్పటి వరకూ 40 శాతం స్కూళ్లలో కూడా అమలు కావడం లేదు. ఇంతకాలం ఎన్నికల విధులు, ఉపాధ్యాయులకు శిక్షణ ఉండటం వల్ల ఈ అంశాన్ని పట్టించుకోలేదు. ఇక నుంచి ఈ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

**తప్పుడు హాజరుకు చెక్:** ఇప్పటి వరకూ ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయులు హాజరు తీసుకునే విధానం ఉండేది. ప్రతీ నెల చివరి తేదీలో తరగతుల వారీగా హెచ్‌ఎంలు విద్యార్థుల హాజరును రాష్ట్ర కార్యాలయానికి పంపేవాళ్లు. అయితే ఈ వివరాలకు విద్యార్థులకు అందించే భోజనం, దుస్తులు, పుస్తకాల లెక్కకు సరిపోవడం లేదని ఉన్నతాధికారులు అంటున్నారు. అలాగే పాఠశాల నిర్వహణ నిధులను కూడా కచ్చితంగా లెక్కగట్టలేపోతున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి 30 లోపు ఉన్న స్కూలుకు రూ. 5 వేలు, 31కి మించి ఉన్న స్కూలుకు రూ. 10 వేల చొప్పున నిర్వహణ నిధులు ఇస్తున్నారు. కొన్ని స్కూళ్లలో విద్యార్థుల హాజరును తప్పుగా చూపించి, నిధులు ఎక్కువ తీసుకుంటున్నారనే ఆరోపణలు న్నాయి. కాగా, హైదరాబాద్‌లోని చాలా స్కూళ్లలో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరును అసలు అమలు చేయడం లేదు. దీనికి అనేక రకాల సాంకేతిక కారణాలు చెబుతున్నారు.

## వ్యవసాయ కార్పొరేషన్ల ఎండీల మార్పు!

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. వ్యవసాయ శాఖలో మార్క్‌ఫెడ్, ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, సీడ్, హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఏఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రం ఐఏఎస్‌లు కానివారు ఎండీలుగా కొనసాగుతున్నారు.

**గత సర్కారుతో సంబంధాలపై ఆరా:** ప్రస్తుతం కార్పొరేషన్ల ఎండీలుగా ఉన్నవారి గురించిన సమాచారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సేకరిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వంతో వారెలా ఉన్నారు? వృత్తిపరంగా వ్యవహరించారా? లేక అప్పటి అధికార పార్టీ నేతల్లా పనిచేశారా? అన్నది ఆరా తీస్తున్నట్లు సమాచారం. కొన్ని కార్పొరేషన్లలో ఎండీలు, చైర్మన్లు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలున్నాయి. కొందరు ఎండీ స్థాయి లేకున్నా పైరవీలతో ఆయా సీట్లలో కూర్చున్నారన్న ఆరోపణలున్నాయి. మరోవైపు ఆయా పోస్టుల్లో కొనసాగేందుకు కొందరు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది.

### రఘునందన్‌రావు కొనసాగుతారా?

వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు కొనసాగుతారా లేదా అన్న చర్చ కూడా జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సన్నిహితుడన్న ప్రచారముంది. మరోవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనూ, అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోనూ రఘునందన్‌రావుకు మంచి సంబంధాలే ఉన్నాయంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కొనసాగే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఒకవేళ మార్చినా మంచి పోస్టులోకే వెళ్తారని అంటున్నారు.

## సీట్ల కోసం గొడవ.. దారుణంగా కొట్టుకున్న మహిళలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలో కూడా ఇదే ఘటన చోటుచేసుకుంది. సీటు కోసం ఇద్దరు మహిళలు తిట్టుకోవడం తో పాటు జుట్టుపట్టుకుని మరీ కొట్టుకున్నారు. దీంతో బస్సులోని గుర్తు తెలియని వ్యక్తి వీడియో తీయగా.. అది కాస్త సోషల్ మీడియాలోకి ఎక్కి చక్కర్లు కొడుతోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం ఉదయం జహీరాబాద్ నుంచి సంగారెడ్డి వెళ్లేందుకు పల్లెవెలుగు బస్సు బస్టాండ్కు వచ్చింది. ఇప్పటికే ఎక్కువగా రష్ ఉంటుండటం, సీట్ల కోసం పోటీ ఏర్పడుతుండటంతో ఓ మహిళ బస్సు ఆగగానే కిటికీలో నుంచి కర్చీఫ్ వేసింది. బస్సు ఆగిన అనంత ˇరం పెద్ద సంఖ్యలో మహిళలు బస్సులోకి ఎక్కారు.

**బస్సులోనే కొట్లాట:** ఇద్దరు తిట్టుకుంటూనే జుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. బస్సులో ఉన్న మిగతా మహిళలు, పురుషులు సర్ది చెప్పినా ఫలితం లేకుండా పోయింది. ఇద్దరూ సీటు కోసం కొట్లాడుకుంటుం డటంతో బస్సులో ఉన్న మిగతా ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సర్దిచెప్పినా వినకుండా గొడవ పడుతుండటం తో గందరగోళానికి గురయ్యారు. చివరకు బస్సులో ఉన్న ప్రయాణికులు ఇద్దరి మధ్య కలగజేసుకుని సర్ది చెప్పడంతో గొడవకు ఫుల్ స్టాప్ పడింది.

# ఫార్మాసిటీ స్థానంలో 10 ఫార్మా విలేజ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల్లో ఉంటుంది.

### నగరమంతా అనుసంధానంతో ప్రతిపాదిత మెట్రో

గత ప్రభుత్వం ప్రతిపాదించిన రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో స్థానంలో నగరంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ఎయిర్‌పోర్టుకు మెట్రో సదుపాయం కల్పిస్తాం. గత ప్రభుత్వం రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో 31 కిలోమీటర్లు, మియాపూర్ నుంచి గచ్చిబౌలి, మెహిదీపట్నం మీదుగా లక్డీకాపుల్ మార్గం 26 కిలోమీటర్లు ప్రతిపాదించింది. ఈ రెండింటి స్థానంలో సుమారు 60 కిలోమీటర్ల కొత్త మార్గం ద్వారా నగరంలోని అనేక ప్రాంతాలను అనుసంధానం చేయడంతోపాటు ఎయిర్టపోర్టుకూ మెట్రో సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు, అక్కడి నుంచి ఒవైసీ ఆసుపత్రి మీదుగా ఫలక్‌నుమా వరకు కొత్త మెట్రో వస్తుంది. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమాకు మెట్రో పొడిగిస్తాం. ఫలక్‌నుమా నుంచి ఎయిర్‌పోర్టు వరకు 10 కి.మీ. మెట్రోను అందుబాటులోకి తీసుకొస్తాం. మియాపూర్ మెట్రోను బీహెచ్‌ఈఎల్ లేదా రామచంద్రాపురం వరకు పొడిగిస్తాం. ప్రతిపాదిత కొత్త ప్రాంతాల మెట్రో మొత్తం 60 కిలోమీటర్లలోపే ఉంటుంది. అవసరమైతే రాయదుర్గం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తాం. ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా మెట్రో ఉండటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తద్వారా కేంద్ర నిధులను పూర్తిస్థాయిలో పొందేందుకు అవకాశం ఉంటుంది.

### ప్రజల వద్దకే పాలన

ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలోని ప్రజలంతా ఈ ప్రభుత్వం తమదేనని భావించాలి. ఇందులో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణి ప్రారంభించాం. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు హైదరాబాద్ వరకు రావాల్సిన అవసరం లేకుండా మంత్రులే జిల్లాలకు వెళ్లి ప్రజల నుంచి వినతులు తీసుకుని, పరిష్కరించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గవర్నర్‌కు, న్యాయవ్యవస్థలకు సముచిత ప్రాధాన్యం ఇస్తూ.. సుహృద్భావ వాతావరణంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రగతిభవన్ భవనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే గత సీఎం నివాస భవనం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాసంగా మారగా, మాజీ సీఎం వైఎస్ నివాస భవనం మంత్రి సీతక్క నివాసమైంది. ప్రజాభవన్‌లో అతిథి గృహం, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉపయోగపడే మహాత్మా జ్యోతిబా ఫులే పాలసీ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఆన్ సోషియల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఏర్పాటవుతాయి. మరో భవనాన్ని రాష్ట్ర అతిథిగృహంగా మారుస్తాం. గతంలో కేంద్రంలో ఉన్న జాతీయ అడ్వయిజరీ కౌన్సిల్(ఎన్ఏసీ) తరహాలో రాష్ట్రంలోనూ రాష్ట్ర అడ్వయిజరీ కౌన్సిల్(ఎస్ఏసీ) ఏర్పాటవుతుంది. దీనికి ఛైర్మన్‌గా సీఎం, సభ్యులుగా ప్రొఫెసర్ హరగోపాల్, నాగేశ్వర్ వంటి విద్యావేత్తలు ఉంటారు. విభాగాధిపతులను మాత్రమే ప్రభుత్వం నియమించింది. విభాగాల్లో ఇతర అధికారులను నియమించుకునే పూర్తి స్వేచ్ఛను ఆయా అధికారులకే ఇచ్చాం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లలో ఇదే విధానం అనుసరించాం. జట్టు ఎంపిక, ఫలితాల బాధ్యత ఆయా విభాగాధిపతులదే. రాష్ట్రంలోని ఐటీఐలను నైపుణ్య విద్యా కేంద్రాలుగా మారుస్తున్నాం. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వంద రోజుల్లో పరిష్కరిస్తాం.

### విదేశాల్లో ఉపాధికి ప్రత్యేక వ్యవస్థ

విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లేవారికి ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయబోతోంది. ఆసక్తి ఉన్నవారు ఉపాధి అవకాశాన్ని ఎంపిక చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే.. ప్రభుత్వమే అవసరమైన శిక్షణ ఇచ్చి, గల్ఫ్ సహా ఇతర దేశాల్లో ఉపాధి పొందేవరకూ అవసరమైన కార్యాచరణను పూర్తి చేస్తుంది. నైపుణ్య శిక్షణతో పాటు ఆ దేశ విధివిధానాలు, వృత్తిపరమైన నిబంధనలపై అవగాహన, వేతనం వంటి అంశాల్లో తోడ్పాటు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే సింగిల్ విండో విభాగంలో దరఖాస్తు చేసుకుంటే చాలు. గల్ఫ్ సహా ఇతర దేశాల్లోని ప్రభుత్వాలు లేదా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వమే అనుసంధానంగా ఉండి.. అక్కడ ఉన్న డిమాండ్ మేరకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగులను పంపుతుంది. నర్సింగ్ శిక్షణ పూర్తి చేసినవారికి మన దేశంతో పాటు విదేశాల్లో చక్కటి ఉపాధి అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వంద పడకల ఆసుపత్రులకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయనున్నాం.

### డ్రగ్స్, గంజాయి రవాణా వినియోగానికి అడ్డుకట్ట

రాష్ట్రంలో మాదకద్రవ్యాలు(డ్రగ్స్), గంజాయి లాంటి మత్తుపదార్థాలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. డ్రగ్స్ వినియోగం, సరఫరాపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పూర్తిస్థాయి కార్యాచరణ మొదలైంది. పోలీసుశాఖలో ప్రత్యేక విభాగం టీఎస్‌న్యాబ్ ఏర్పాటు చేశాం. సీఐడీ, విజిలెన్స్ తరహాలో దీన్ని పూర్తిస్థాయిలో స్వతంత్ర విభాగంగా మారుస్తున్నాం. యాంటీ నక్సల్ విభాగం తరహాలో ఇది ప్రత్యేక నిఘా వ్యవస్థ కలిగిఉంటుంది. ప్రధానంగా ఏవోబీ నుంచి రాష్ట్రానికి గంజాయి వస్తోంది. డ్రగ్స్, గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నాం. డ్రగ్స్ కేసుల్లో నిందితులకు సత్వర శిక్ష కోసం ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయనున్నాం. విదేశీయుల ప్రమేయంపై ప్రత్యేక దృష్టి సారించాం. నిబంధనల మేరకు వారిని జైళ్లలో ఉంచలేం. 24 గంటల కంటే ఎక్కువ కస్టడీ కూడా సాధ్యం కాదు. ఇలాంటి వారి కోసం చర్లపల్లి జైలులో రెండెకరాల్లో ప్రత్యేక డిటెన్షన్ కేంద్రం ఏర్పాటు దిశగా ఆలోచిస్తున్నాం. మత్తుపదార్థాల విక్రయాలను అడ్డుకునేందుకు పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### నైపుణ్య శిక్షణలో డిగ్రీ కోర్సులు

స్కిల్ డెవలప్‌మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. స్కిల్ డెవలప్‌మెంట్ డిగ్రీ కోర్సులను అందుబాటులోకి తెచ్చేలా 10 నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. టాటా, మహీంద్రా, సెంచూరియన్ సంస్థలతో కలసి ఈ వర్సిటీలు ఏర్పాటవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం భూమి, ఇతర మౌలిక సదుపాయాల తోడ్పాటు అందిస్తుంది. సిబ్బంది, నిర్వహణ, కోర్సుల ఎంపిక, ఉద్యోగ నియామకాలు వంటి అంశాలను విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసే సంస్థలే చూసుకుంటాయి.

## ప్రజాపాలన తర్వాత నామినేటెడ్‌పై ఫోకస్

**హైదరాబాద్:** ఈ నెల 6వ తేదీన ప్రజాపాలన కార్యక్రమం ముగిసిన తర్వాత నామినేటెడ్ పోస్టులను ఖరారు చేసే ఆలోచనలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారు. మొదటి నుంచీ చర్చ జరుగుతున్న విధంగా సంక్రాంతి లోపు మొదటి దఫా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందు కు తనను కలిసిన విలేకరులతో సీఎం రేవంత్ ఈ మేరకు తన మనసులో మాట చెప్పారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసే క్రమంలో తనతో ఉన్న సాన్నిహిత్యం, పార్టీ లో పలుకుబడి పనిచేయవని, పార్టీ కోసం కష్టపడ్డవారికి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో భాగంగా త్యాగం చేసిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు.

**తీవ్ర పోటీ:** పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు, సిఫారసులు తీసుకుని ఆరో తేదీ తర్వాత ముఖ్యమంత్రి కసరత్తు పూర్తి చేయనున్నారు. అనంతరం ఆ జాబితాను పార్టీ అధిష్టానానికి పంపి అక్కడ అనుమతి తీసుకున్న తర్వాత సంక్రాంతిలోపు ఈ పదవుల పందేరంపై ప్రకటన చేస్తారని తెలుస్తోంది. కాగా, పదేళ్ల తర్వాత అధికారం దక్కిన నేపథ్యంలో నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. రాజకీయంగా గుర్తింపు ఉండే కీలక కార్పొరేషన్లతో పాటు ఇతర కార్పొరేషన్లకు చైర్మన్ పదవులతో పాటు డైరెక్టర్ల కోసం పోటీ పడుతున్న వారి జాబితా చాంతాడంత తయారయింది. ఈ నేపథ్యంలో సామాజిక సమీకరణలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం, పార్టీలో అనుభవం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది జాబితా తయారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం జరిగే టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కూడా సీఎం రేవంత్ ఈ పోస్టులపై మరింత స్పష్టత ఇస్తారనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

## డ్రగ్స్ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

**హైదరాబాద్:** డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రజాప్రతినిధుల కేసుల విచారణకు ఉన్న తరహాలోనే ఈ ప్రత్యేక న్యాయస్థానం ఉంటుందని వెల్లడించారు. మత్తు పదార్థాలతో విద్యార్థులు, యువత నిర్వీర్యం అవుతున్నారని, వారిని దీని నుంచి రక్షించడానికి తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్స్ బ్యూరో(టీఎస్‌నాబ్)ను పటిష్టం చేస్తున్నామన్నారు. మత్తుపదార్థాలు ఎవరికీ అందుబాటులో లేకుండా సమూలంగా నిర్మూలిస్తామని చెప్పారు. ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటుపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధేతో చర్చిస్తానని తెలిపారు. రాష్ట్రంలో మత్తుపదార్థాలు పండించడం కంటే వినియోగం ఎక్కువగా ఉందని సీఎం వ్యాఖ్యానించారు. గ్రేహౌండ్స్, ఎస్ఐబీలు ఏ విధంగా అయితే మావోయిస్టులను అణచివేశాయో, అదేవిధంగా మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ కర్తవ్యమని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. టీఎస్ నాబ్ కోసం అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్యను నియమించామని, మరో 301 మంది అధికారులతో దీనిని బలోపేతం చేస్తామని సీఎం చెప్పారు. పాఠశాలలు, కళాశాలలతోపాటు ఇతరత్రా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెడతామని చెప్పారు. సినీతారల డ్రగ్స్ కేసు పురోగతిలో ఉందన్నారు.

**జర్నలిస్టుల సమస్య 100 రోజుల్లో పరిష్కారం:** జర్నలిస్టుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తామని, ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను సంక్రాంతిలోగా నియమిస్తామన్నారు. ఇళ్ల స్థలాల అంశం మరోసారి రాకుండా పూర్తిస్థాయిలో జర్నలిస్టుల సమస్యను ఒక పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అందరికీ ఇళ్లు ఇవ్వడానికి ప్రయత్నిస్తామన్నారు.

## కొత్త ఏడాదికి కిక్కేకిక్కు



(మొదటి పేజీ తరువాయి)

చేరింది. డిసెంబర్ 30న రూ.313 కోట్లు, డిసెంబర్ 29న రూ.180 కోట్ల మద్యం డిపోల నుంచి వెళ్లిందని ఎక్సైజ్ గణాంకాలు చెబుతున్నాయి. అయితే, కొత్తగా ప్రారంభమైన షాపుల్లో అమ్మకాల కోసం ఈ నెల మొదట్లోనే పెద్ద ఎత్తున లిక్కర్ చేరిందని, ఈ నేపథ్యంలో కొంత తగ్గుదల కనిపిస్తుందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే డిసెంబర్ 31న కొంత తగ్గినా, 30న రూ.59 కోట్లు, 29న రూ.21 కోట్ల మేర ఎక్కువ అమ్ముడయిందని చెబుతున్నారు. ఇక, కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా ఒక్క డిసెంబర్ 31నే 6లక్షల కేసుల లిక్కర్, 6.5లక్షల కేసుల బీర్లు వైన్‌షాపుల నుంచి అమ్ముడుపోయి ఉంటాయని, అంతకంటే ముందు రెండు రోజులు, జనవరి 1న కూడా ఇదే స్థాయిలో లిక్కర్ అమ్ముడవుతుందని అంటున్నారు.

### ఈ డిసెంబర్‌లో రూ.4,274 కోట్లు

ఇక, గత ఏడాది డిసెంబర్ నెల మద్యం అమ్మకా లను పరిశీలిస్తే అంతకుముందు ఏడాది కంటే 27 శాతం పెరిగాయి.

- 2022 డిసెంబర్‌లో రూ.3,377 కోట్ల విలువైన మద్యం అమ్మ కాలు జరగ్గా, 2023 డిసెంబర్‌లో అది రూ.4,274 కోట్లకు చేరింది.
- లిక్కర్ కేసులు 2022 డిసెంబర్‌లో 32.50లక్షలు అమ్ముడుపోగా, 2023లో 43.40లక్షలు అమ్ముడయ్యాయి.
- బీర్లు 2022 డిసెంబర్‌లో 39.56 లక్షల కేసులు అమ్ముడవగా, 2023 డిసెంబర్‌లో 46.10లక్షల కేసులు అమ్ముడయినట్టు ఎక్సైజ్ గణాంకాలు చెబుతున్నాయి.
- 2022 డిసెంబర్‌తో పోలిస్తే 2023 డిసెంబర్‌లో లిక్కర్ అమ్మకాలు 33 శాతం, బీర్లు 16 శాతం పెరగడం గమనార్హం.

## బైరి నరేష్ అడ్డగింత.. ములుగులో తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

ఓ అయ్యప్ప భక్తుడికి గాయాలు కావడమే. సోమవారం.. కోరేగావ్ సమావేశం కోసం బైరి నరేష్ ఏటూరు నాగారం వెళ్లాడు. అది తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు అయ్యప్ప స్వాములు. గతంలో అయ్యప్ప మీద చేసిన వ్యాఖ్యలు బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ బైరి నరేష్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో నరేష్ అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. అయితే నరేష్ క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ అయ్యప్ప స్వాములు వాహనాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో.. నరేష్ వాహనం ముందుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఓ అయ్యప్ప భక్తుడికి గాయాలయ్యాయి. బాధితుడ్ని పోగు నర్సింహారావుగా గుర్తించారు. దీంతో నరేష్‌ను అరెస్ట్ చేయాలంటూ స్వాములు ఆందోళన చేపట్టారు.

**గతంలో..**

ఏడాది కిందట.. అయ్యప్ప స్వామి పుట్టుక గురించి బైరి నరేష్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. హిందూ సంఘాలు, అయ్యప్ప స్వాముల ఫిర్యాదు నేపథ్యంతో కేసు నమోదు అయ్యింది. దాదాపు 45 రోజుల పాటు నరేష్ చర్లపల్లి జైలులో ఉన్నాడు. కొడంగల్ కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చాక కూడా నరేష్ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో.. హనుమకొండలో మరోసారి అయ్యప్ప భక్తులు దాడి చేశారు. అయితే ఉద్దేశపూర్వకంగానే తాను ఆ వ్యాఖ్యలు చేసినట్లు అప్పుడు పోలీసుల విచారణలో బైరి నరేష్ అంగీకరించాడు.

## హైదరాబాద్ నిషాన్.. నుమాయిష్

(మొదటి పేజీ తరువాయి)

83వ అఖిల భారత పారిశ్రామిక వస్తుప్రదర్శన (నుమాయిష్)ను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. కమలానెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అందుకు ప్రభుత్వ పరంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ విద్యాసంస్థలకు అండగా నిలబడటం ప్రభుత్వ బాధ్యత అని, ఇతర ఎంఎన్‌సీ కంపెనీల నుంచి సాయం అం దేలా చొరవ తీసుకుంటామన్నారు. మహిళా ఔత్సాహి క పారిశ్రామికవేత్తలు, విద్యార్థినులకు సొసైటీ మెరుగైన అవకాశాలు కల్పించాలని సీఎం సూచించారు.

### కొత్త సంవత్సరం నుంచే మార్పు: శ్రీధర్‌బాబు

నుమాయిష్ ఎగ్జిబిషన్ రాష్ట్రానికి గర్వకారణమని, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 8 దశాబ్దాలుగా విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని ఐటీశాఖ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు డి.శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సొసైటీ ప్రదర్శన ద్వారా వచ్చే ఆదాయాన్ని 20 విద్యాసంస్థల నిర్వహణకు వినియోగిస్తున్నారని.. 30 వేల మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారని, రెండువేల మందికి ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారని శ్లాఘించారు. కొత్త సంవత్సరంలో నుమాయిష్ ఎగ్జిబిషన్ ప్రారంభం నుంచే మార్పు మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యేందర్, కార్యదర్శి హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి చంద్రజిత్‌సింగ్, కోశాధికారి రాజేందర్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఏర్పాటు చేసిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: జంపన్న

కంటోన్మెంట్, జనవరి1 (వాయిస్ టుడే ప్రతిదీ) వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రజలకు చేరువయ్యేందుకు ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం అని భారత పౌరులుగా మాన విధులు మనం బాధ్యత తో నిర్వహించాలి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి క్రమంలో.. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం తోపాటు వివిధ పథకాలకు కొత్త లబ్ధిదారులను ఎన్ రోల్ చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేస్తూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించాడు ఈ క్రమం లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సోమవారం బోయినపల్లి సంజీవయ్య కాలనీ కమ్యూనిటీ హాళ్ల లో బోయినపల్లి పంజాబ్ నేషనల్ బ్యాంకు అద్వర్యం లో ఆయుష్మాణ్ భారత ,టీబీ సెంటర్ , ప్రధానమంత్రి ఉజ్వల యోజన , ఆధార్ కేంద్రాము తోపాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు రుణాలకు సంబంధించిన ప్రత్యక ఏర్పాటు చేసిన స్టాళ్ల లకు విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పంజాబ్ నేషనల్ బ్యాంకు సర్కిల్ డీజీఎం ఎన్ వి ఎస్ పి రెడ్డి , ఏ జి ఎం,, బి. నరేష్ కుమార్ లతో కలిసి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను ప్రారంభించారు .. సందర్బంగా ఈ కార్యక్రమ ము లో పాల్గున్న అధికారులు ,



ప్రజలతో భారత దేశాన్ని 2024 నాటికీ అభివృద్ధి చెందిన దేశంగా చెందామని , వలసవాద జాడలను లేకుండా చెందామని మాన వారసత్వాన్ని పండగల జరుపుకుందామని దేశాన్ని కాపాడేవారికి గౌరవాన్ని ఇస్తూ భారత పౌరులుగా మన విధులను మనం బాధ్యత తో నిర్వహించుకుందామని నిర్వాహకులు ప్రతిజ్ఞ చేయించారు . అంతరం జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ ..

పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్ధిదారులందరికీ సమయానుకూలంగా చేరేలా చూడడం ద్వారా ప్రభుత్వ ఫ్లాగ్షిప్ స్కీమ్ల సంతృప్తతను సాధించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర చేపట్టబడుతోంది అని అన్నారు. ఎవరూ వెనుకబడి ఉండకూడదనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం అని అన్నారు ఈ లక్ష్యాన్ని సాధించడంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సహాయపడుతుందని అన్నారు. ఈ యాత్రలో ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు . కార్యక్రమము లో బీజేపీ స్పోక్స్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్ . ఈ యాత్ర కోఆర్డినేటర్ బోయినపల్లి బ్రాంచ్ మేనేజర్ బి . గిరిజారాణి, స్థానికులు అశోక్ , ముకేశ్ , రామారావు, క్రాంతి , సంతోష్ , వరా కుమార్ , లతోపాటు ఆశ వర్కారులు, తదితరులు పాల్గున్నారు



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 1) : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వివిధ సంక్షేమ సంఘాల నాయకులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిత్తారమ్మ తల్లి ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ఏడాది ప్రతి ఒక్కరి లక్ష్యాలు, కోరికలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు.

## బోరబండ ఇన్ స్పెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

జూబ్లీహిల్స్ జనవరి 1 (వాయిస్ టుడే) నూతన సంవత్సరం పురస్కరించుకొని బోరబండ ఇన్స్పెక్టర్ విజయ్ గారిని శాలువాలతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ నాయకులు..ఈ కార్యక్రమంలో రమేష్ .కుమార్ .సాయి సురేందర్ లింగం. పాల్గొన్నారు



## ఐపీసీ హార్మని చర్చ్ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 1) : గాగిల్లాపూర్ చైతన్య కాలనీలోని ఐపిసి హార్మోని చర్చ్ మొదటి వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సాటి మనిషికి సాయం ఇదే సర్వమత సారమన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి క్రైస్తవ సోదరులు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, పాస్టర్ బిఎస్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, జగన్, రంజిత్ రెడ్డి, సారధి, ధార మహేష్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్, ఫణి తేజ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



కూకట్‌పల్లి : జనవరి1(వాయిస్ టుడే) ప్రజా సేవ చేయడంలో ఉన్న తృప్తి ఏ దాంట్లో ఉండదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పలు డివిజన్ల కు చెందిన నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొని బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రతి నాయకులు కార్యకర్తలు చూసుకోవాలని తెలిపారు. కష్టపడే నేతకి పార్టీ గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న నేతలు అందే శ్రీరామ్ మూర్తి, లక్ష్మయ్య, కుక్కల రమేష్ , ఎల్లేష్, కేబుల్ శ్రీను, రాఘవేందర్, తూము సంతోష్ ,ప్రభాకర్ , మధు, ప్రవీణ్, గంధం రాజు, ఇమామ్ హుస్సేన్, నహీం , సతీష్ గౌడ్, మల్లేష్ యాదవ్, షకీల్, వెంకటేష్ యాదవ్, రజిత ,జ్యోతి ,రమాదేవి, జోజమ్మ, విజయలక్ష్మి, మారుతి, కృష్ణవేణి శాలిని, సంతోషి, భారతి, రామేశ్వరి, కృష్ణా ప్రకాష్ చిన్నయ్య సత్యం యాదవ్, ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

## అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ.



కూకట్పల్లి : జనవరి1(వాయిస్ టుడే) భగీచసింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ పోలాకి ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం అభాగ్యులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ పోలాకి మాట్లాడుతూ నగరంలో చలి తీవ్రత బాగా పెరగడం వలన హైదరాబాద్ నగరంలోని రోడ్డు ఫ్యూట్పాత్ పై సెదతీరే అభాగ్యులు పేదవారు ఇబ్బందులకు గురిఅవుతున్నారని, వారిని వెంటనే షెల్టర్ జోన్లకి తరలించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. భగీచసింగ్ ఫౌండేషన్ ద్వారా గత 10 సంవత్సరాలుగా నగరంలోని అభాగ్యులకు పేదవారికి ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, దుస్తుల పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గణేష్ రెడ్డి ,కుమార్ నాయక్, కొల్లి వెంకట్, భగీచసింగ్ ఫౌండేషన్ సభ్యులు రట్టి భీమ రాజు, కే. మురళి, రట్టి గజపతి, రేగాల తమ్మినాయుడు, రట్టి నవీన్, రట్టి సాయి రాం, రట్టి రాజు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్పల్లి : జనవరి 1(వాయిస్ టుడే) కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నీ తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కూకట్పల్లి లో జరుగుతున్న విషయాలను బండి రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి రమేష్ కి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు పూర్తిగా అందే విధంగా చూడాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు.



## బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై గవర్నర్కు వినతిపత్రం

సికింద్రాబాద్, జనవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై కి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్ చారి వినతి పత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్ రాజభవన్ లో బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి గణేష్ చారి గవర్నర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని అబూత కల్పన కల్పించారే తప్ప పరిష్కరించింది లేదని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గవర్నర్ తమిళ్ సై మా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శంకరాచారి, నరసింహ చారి, సిద్ధాంత శ్యామల, మహేష్, విక్రమ్ గౌడ్, సింగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రవేట్ సెక్యూరిటీ సేవలు మరువలేనివి

### ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్

సికింద్రాబాద్, జనవరి 1 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో ప్రవేట్ పబ్లిక్ ఆస్తులను రక్షించడంలో ప్రైవేట్ సెక్యూరిటీల సేవలు మరువలేనివని ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ పేర్కొన్నారు. సాయి గ్రూప్స్ 26 వ అనివర్సరీ కార్యక్రమం గాంధీనగర్ లోని సాయి గ్రూప్స్ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, సాయి గ్రూప్స్ చైర్మన్ డి ఎస్ రెడ్డి హాజరై సాయి గ్రూప్స్ నూతన క్యాలెండర్ తో పాటు, సాయి గ్రూప్స్ కంప్లైంట్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ప్రవేట్ సెక్యూరిటీ కీలకంగా మారిందన్నారు. అపార్ట్మెంట్ నుండి మొదలుకొని ఏటీఎం, బ్యాంక్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ ఆస్తులను ప్రవేట్ సెక్యూరిటీలు రక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలు దేశవ్యాప్తంగా కోటి పైచిలుకు సెక్యూరిటీలు పనిచేస్తున్నారని చెప్పారు. ఉద్యోగం కోసమే కాకుండా ఉద్యోగ కల్పన కోసం అంకిత భావం తో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెక్యూరిటీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మురాహరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, టీ కే ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మమ్మద్ అజరుద్దీన్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన సి.ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ జనవరి 1.(.2024) వాయిస్ టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకొని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ మహ్మద్ అజరుద్దీన్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 1) : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కీ ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాలు, కులాల అభ్యున్నతికై పనిచేసి వారికి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా బ్రాహ్మణులకు అన్ని విధాలుగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన సలహాదారులు, సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట సుబ్రహ్మణ్యం, కోశాధికారి సంజీవరావు ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, కార్యదర్శులు సాయిరాం, శ్రీధరాచార్యులు, రాధాకృష్ణ శర్మ, అచ్యుత్ ఫణీంద్ర, లక్ష్మీ కుమారి, మాలతి శ్రీనివాస్, అంజలి దివాకర్ పాల్గొన్నారు..



## డీసెంట్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ వాయిస్ టుడే జనవరి 1, రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని చింతల్ మెట్ చౌరస్తా వద్ద డీసెంట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆసుపత్రి డైరెక్టర్ మహమ్మద్ అబ్బాస్ ఖాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శాలువాతో సన్మానించారు, ఆస్పత్రి డైరెక్టర్ అబ్బాస్ ఖాన్ మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ధరలో మెరుగైన వైద్యం అందించడానికి ఈ యొక్క ఆసుపత్రిని పెట్టడం జరిగిందని తెలిపారు. వారానికి ఒకసారి ఉచిత వైద్యం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని మరియు యువతీ యువకులకు నర్సింగ్ సేవలో కూడా అందించడం జరుగుతుందని వారిలో ఉన్న ప్రతిభను చూసి వారికి సర్టిఫికెట్లు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి ధర్మారెడ్డి,సులేమాన్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ గౌస్, జబీన్ బేగం, సయ్యద్ ముజామీల్ అహ్మద్, జఫర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు..



## శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత



రాజేంద్రనగర్ ( వాయిస్ టుడే ) జనవరి 1,శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పెద్ద ఎత్తున బంగారం స్వాధీనం చేసుకున్నారు. విమానంలో శంషాబాద్ కు వచ్చిన ప్రయాణికుల నుంచి రూ.3 కోట్ల విలువైన 4.59 కేజీల బంగారాన్ని సీజ్ చేసినట్టు కస్టమ్స్ అధికారులు చెప్పారు.బంగారు బిస్కట్లను లోదుస్తుల లలో దాచిన లేడి కిలాడీ లు.బంగారు గొలుసులను లగేజ్ బ్యాగ్ లో దాచి కస్టమ్స్ అధికారులకు బురడి కొట్టించే ప్రయత్నం చేసిన ఇద్దరు స్మగ్లర్స్.లో దుస్తుల లలో,లగేజ్ బ్యాగ్ లో దాచిన బంగారం గుట్టును రట్టు చేసిన కస్టమ్స్ బృందం.ఇద్దరు లేడీ కిలాడీలతో పాటు ఇద్దరు దుబాయ్ ప్రయాణీకుల అరెస్ట్.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కస్టమ్స్ అధికారులు.

## నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ను పుష్పగుచ్చం అందించిన అజరుద్దీన్



జూబ్లీహిల్స్ జనవరి 1 (వాయిస్ టుడే) నూతన సంవత్సరం సందర్భంగా టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహ్మద్ అజారుద్దీన్ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సెక్రటేరియట్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్కలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాసేపు సెక్రటేరియట్‌లో మంత్రులతో కలసి సందడిగ ముచ్చటించారు. సీఎంను, మంత్రులను కలిసిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫహీం, కాంగ్రెస్ నేత అసదుద్దీన్ కూడా ఉన్నారు. ఈ సదర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ,.. ఈ కొత్త సంవత్సరంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ తెలంగాణాలో అత్యధిక ఎంపీ సీట్లను గెలిచి కేంద్రంలో రాహుల్ నాయకత్వంలో చాలా బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తాం అన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలుగు చెరువు మహేష్



రాజేంద్ర నగర్ (వాయిస్ టుడే) జనవరి 1, నూతన సంవత్సరంలో అందరు భాగుండాలి... అందులో నేనుండాలని బి ఆర్ ఎస్ రాజేంద్ర నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్ ఆ దేవుణ్ణి కోరారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్బంగా సోమవారం తెలంగాణ శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అయన నివాసం లో కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు అదే విధంగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కు పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఇతర ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన ఏడాది ఎదురైనా చేదు అనుభవాలు, తీపి జ్ఞాపకాలు వదిలి కొత్త ఏడాది లో అందరికి అంతా మంచే జరుగాలని కోరారు.

**తోపుడు బండ్ల వర్తకులతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తదితరులు దృశ్యం. అదేవిధంగా పరమేశ్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే మీకు అండగా ఉంటానని, మీ కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.**

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):





## నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

మేడిపల్లి, జనవరి 01 (వాయిస్ టుడే) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ ఐఐసీటీ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, వినాయక మండపాన్ని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ యాసారం మహేష్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి,ఏంపల్ల అనంత రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కో- ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి,నాయకులు బండారి రవీందర్,పప్పుల అంజిరెడ్డి, బోడిగే కృష్ణ గౌడ్,శ్రీధర్ రెడ్డి,జావీద్ ఖాన్,రఘువర్ధన్ రెడ్డి,బండి శ్రీరాములు,జోగిరెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అసర్ల బీరప్ప



బోడుప్పల్, జనవరి 01 (వాయిస్ టుడే) : టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ని బోడుప్పల్ లోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, బోడుప్పల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి నవీన్, మరాఠి మల్లేష్, మరాఠి మత్స్యగిరి, చింత రమేష్, తెలంగాణ సిద్దులు, బుగ్గ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 9 మంది కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రధానం




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 9 మంది కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ నిరంజన్ రావు ఉపలోకయుక్త,ప్రొఫెసర్ ముత్యంరెడ్డి సెక్రెటరీ హైదరాబాద్ మహిళ విద్యా సంఘం, అశోక్ కుమార్ సీనియర్ అడ్వకేట్, వివేక హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణా రెడ్డి,జి.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తీర్ణులైన 9 మంది బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ విభాగంలో శ్యాం కుమార్ హంస, అమృత రెడ్డి, గణ సంతోషిని రెడ్డి, బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ విభాగంలో నందిని, అనగా బ్లాక్ బెల్ట్ విభాగంలో వర్షిని, మేధా, రిషిత, అవిఘ్న వెంకట రెడ్డి బెల్ట్ లు పొందారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నిరంజన్ రావు మాట్లాడుతూ ప్రధానం గా యువతతో పాటు బాలికలు కూడా బ్లాక్ బెల్ట్ పొందటం ఎంతో సంతోషంగా ఉందని,ఈ విద్య ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైనదని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ ఉమామహేశ్వర్,డాక్టర్ వరుణ్యా అకాడమి సీనియర్ మాస్టర్లు నర్సింగరావు, కరీం లు పాల్గొన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తున్న మేడ్చల్ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు,టిడిపి రాష్ట్ర నాయకులు కందికంటి అశోక్ గౌడ్ దృశ్యం.**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## స్కూల్ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా బ్యూరో (జనవరి 01,24)వాయిస్ టుడే :బుగ్గారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్యాణి అకాడమిక్ హైట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నరు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగణబట్ల దినేష్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్,ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సగౌడ్, అంజిత్,చారి తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్, జనవరి 01 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి కార్యదర్శి రోళ్ళ సతీష్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ గారు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోళ్ళ సతీష్ ను అభినందించిన వైద్యులు అంజన్ కుమార్ ఈ సంవత్సరం కాంగ్రెస్ పార్టీకి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, ప్రజలకు, అభిమానులకు ఆశించిన మేర అనుకూల ఫలితాలు కలగాలని పార్టీ కార్యకర్తలకు అధిష్టానం అన్ని విధాల న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నగర కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఎండి ఇమ్రాన్ చోటు, దీకొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అయిదు లక్షల ప్రమాద భీమా కల్పించడం హర్షణీయం

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్

కరీంనగర్, జనవరి 01 (వాయిస్ టుడే): ఆటో డ్రైవర్స్, హెూమ్ గార్డ్స్, వర్కింగ్ జర్నలిస్ట్స్, గిగ్ మరియు ఫ్లాట్ ఫారం కార్మికులకు అయిదు లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించడం హర్షణీయమని అన్నారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. సామాజిక భద్రతా పథకం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పథకం అమలుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు, హెూమ్ గార్డ్స్, ప్లాటుఫారం వర్కర్స్ కు సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ సందర్బంగా మల్యాల సుజిత్ కుమార్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను, అసంఘటిత కార్మికులకు ఎల్లపుడూ అండగా నిలిచేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని. ఈ పథకం అమలుచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు పులి అంజనేయులు, కంకణాల అనిల్, మెతుకు కాంతయ్య, శ్యామ్ సుందర్, ధన్నా సింగ్, పొన్నం మధు, పోరండ్ల రమేష్, విద్యాసాగర్, జ్యోతి రెడ్డి, ప్రసాద్, జీవన్, గంగుల దిలీప్, జేరిపోతుల వాసు, భరత్, అనిల్ గౌడ్ తదుతరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా మూడింటిపై ప్రతిన పూనుదాం

**ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం-కరెంటును అదా చేద్దాం-ఆహారాన్ని వృథా కాకుండా చూద్దాం**

**కరీంనగర్ జిల్లాను పరిశుభ్రంగా అందమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనవరి 01 (వాయిస్ టుడే): నూతన సంవత్సరం సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, కరెంటును ఆధా చేస్తామని, ఆహారం వృథా కాకుండా చూద్దామని మూడింటిపై ప్రతిన పూనుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు, జిల్లా ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం2024 సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియం, సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలు కలెక్టర్ కు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మనం మూడింటిపై ప్రతిన పూనుదామని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతోపాటు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్లో తగ్గించాలని, అలాగే కరెంటు ను అదా చేద్దామని ఇండ్లలలో, కార్యాలయాలలో, ఫ్యాన్స్, లైట్లు, ఏసీలు అవసరమైపోయిన తర్వాత మనమే వాటిని ఆఫ్ చేద్దాం, మనం తినే ఆహారం పరబ్రహ్మ స్వరూపమని, ఇలాంటి ఆహారాన్ని తినగలిగెంత మాత్రమే తిని మిగిలిన దానిని చాలా సులువుగా పడేయడం, వదిలిపెట్టడం చేస్తామని తెలిపారు. మనం తినే ఆహారాన్ని పడేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారం మరొకరి కడుపు నింపుతుందని,పంట పండించడంలో నెలలు, సంవత్సరాల కష్టం దాగుందని గుర్తించి మనం తినగలిగినంత ఆహారాన్ని



మాత్రమే ప్లేట్ లో తీసుకోవాలని అన్నారు. ఇలాంటి జిల్లాను మన ఇంటిలా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత వహించాలని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న కలెక్టర్ కార్యాలయాలతో పాటు, ఆఫీస్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యజీవితంలో మనిషికి పొదుపు ప్రధానంగా ఉండాలని, కార్యాలయాల్లో మనం లేని సమయంలో అనవసరంగా విద్యుత్ ను వాడకుండా చూసుకోవాలని అమే తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్ ను వినియోగించకూడదని, ప్లాస్టిక్ దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతినబునాలని పిలుపునిచ్చారు. 2024 నూతన సంవత్సరంలో ఈ మూడు మార్పులను మన నుండే మొదలు పెట్టి మరికొంత మందికి మనం ఆదర్శంగా నిలవాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా అన్ని శాఖల అధికారులు కేక్ లు, పూల బొకేలు కాకుండా చదువుకునే పిల్లల కొరకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్ లు, చద్దర్ లను జిల్లా కలెక్టర్ కు అందజేయగా వీటిని ఓ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాల పిల్లలకు, వారికి అందజేయవలసిందిగా కలెక్టర్ అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్ డి ఓ కె. మహేశ్వర్, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్ డి ఎం ఆంజనేయులు, సిపిఓ కొమరయ్య, డి ఏ ఓ శ్రీధర్, డిపిఆర్ఓ అబ్దుల్ కలీమ్, డి ఈ కొండయ్య, జిల్లా వైద్యాదికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిడబ్ల్యుఓ సరస్వతి, డి వై ఎస్ ఓ రాజు వీర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంది

**గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన**
**కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల జిల్లా బ్యూరో (జనవరి 02,24)వాయిస్ టుడే :పెగడపల్లి మండలం బతికపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా తో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సావ కార్యక్రమంలో మమల్ని భాగస్వాములను చేసినందుకు ధన్యవాదాలు తెలియేస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని,జగిత్యాల జిల్లాలో పెగడపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేస్తామని, గత రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నుండి సరైన పలితాలు రాకపోవడంతో ప్రజలు మార్పు కోరుకోవడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్,సర్పంచ్ శోభరాణి,ఒరిగల శ్రీనివాస్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి,సర్పంచ్ సత్యనారాయన,సర్పంచ్ రవి నాయక్,ఎంపీటీసీ శోభ తిరుపతి, ఎంపీటీసీ విజయలక్ష్మి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సర సందర్భంగా జగిత్యాలలో విషాదం నెలకొంది



జగిత్యాల జిల్లా బ్యూరో (జనవరి 02,24)వాయిస్ టుడే :జగిత్యాల పట్టణానికి చెందిన సామ సుజాత అనే మహిళా జగిత్యాల గ్రామీణ మండలం పొలాస లో ని పలు ఆలయల్లో పూజలుచేసేందుకు స్కూటీ మీద వెళుటుండగా పొలాస వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది.తీవ్రంగా గాయపడిన ఆమె కు అటుగా వెళ్తున్న ఓ ముస్లిం మహిళా సీపీఆర్ చేసినప్పటికి ఆమె బతుకలేదు.మృతదేహానికి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదికి తరలించారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

## కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే చందర్...

పెద్దపల్లి జిల్లా: జనవరి. 1 (వాయిస్ టుడే) గోదావరిఖని: బీ.ఆర్.ఎస్ పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి సమచిత స్థానం రామగుండం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో 10 ఎళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిదని, ప్రతి ఇంటికి సంక్షేమ ప్రతి ముఖంలో కేసీఆర్ అనందం నింపారని రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ నిర్వహించారు. కార్యాలయం లో కెక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో రామగుండం ప్రాంత ప్రజలు సాగించిన పోరాటం చారిత్రాత్మకం అన్నారు. తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధిలో దేశంలోని అగ్రభాగాన నిలిపారని అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణులకు సమచిత స్థానం వస్తుందన్నారు. రాబోవు సర్పంచ్ ఎంపిటీసి జడ్పీటీసీ కార్పోరేషన్ ఎన్నికల్లో



అవకాశం వస్తుందన్నారు.

రాబోయే ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు.

ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు. తాము ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం లో మెడికల్ కళశాల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇండస్ట్రీయల్ పార్కు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి భవనం సాధించామన్నారు.రామగుండం నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్మికులకు కర్షకులకు సకలజనుల అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్ ఇంజపురి పులిందర్ దొంత శ్రీనివాస్ దాతు శ్రీనివాస్ సాగంటి శంకర్ కల్వచర్ల కృష్ణ వేణి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావు మాదాసు రామమూర్తి తోడేటి శంకర్ గౌడ్ పర్లపల్లి రవి చల్లగురుగుల మెగిళి దాసరి ఎల్లయ్య ముప్పిడి సత్యప్రసాద్ అచ్చె వేణు నారాయణదాసు మారుతి నూతి తిరుపతి పిల్లి రమేష్ దొమ్మేటి వాసు మేతుకు దేవరాజు గుంపుల ఓదేలు యాదవ్ జక్కుల తిరుపతి తోకల రమేష్ ఆడ్లూరి రాములు గడ్డం నారాయణ అమరేందర్ బెంద్రే నాగభూషణం గౌడ్ బండ రాజు అల్లం అయిలయ్య ముద్దసాని సంధ్యా రెడ్డి మేకల సరోజన మల్లికాంభా గుర్రం రమాదేవి కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ కాపు సంఘం అధ్యక్షుడిగా కోల ప్రభాకర్



గంగాధర, జనవరి 01 (వాయిస్ టుడే) గంగాధర మండలం మల్లాపూర్ గ్రామ కాపు సంఘం అధ్యక్షుడిగా కోల ప్రభాకర్ ను ఎన్నుకున్నారు. సోమవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ కాపు సంఘం అధ్యక్షుడిగా కోల ప్రభాకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా కోల మైపాల్, ప్రధాన కార్యదర్శిగా పడదపెల్లి మల్లేశం, కార్యదర్శిగా హరీష్, కోశాధికారిగా అజయ్ కుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన కాపు సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## సబ్ స్టేషన్ నిర్మాణంలో అవస్థలు

**రెండు కోట్లు మిగిలించేందుకు అధికారులు యత్నం**





కరీంనగర్, జనవరి 01 (వాయిస్ టుడే): కరీంనగర్ శివారులోని పద్మనగర్ మధురానగర్ సమీపంలో నిర్మిస్తున్న 132/3 కెవి సబ్ స్టేషన్ వల్ల ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 20 కోట్లలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మిస్తున్నారు ట్రాన్స్కో కు కేటాయించిన స్థలం కాకుండా పద్మనగర్ బైపాస్ రోడ్డులో పనులు చేస్తుండటం వల్ల పద్మ నగర్ మధురానగర్ నుంచి వచ్చే నీటి ప్రవాహం నిలిచిపోయింది. వర్షంతో పాటు వ్యర్థాలుగా వచ్చే నీరు బైపాస్ రోడ్డు కల్వర్టు ద్వారా మానేరు జలాశయంలోకి వెళుతున్నాయి ఈ కల్వర్టును పూడ్చివేయడం వల్ల నీరంతా నిల్వయ్ కంపుకొట్టడమే కాకుండా దీనివల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి ట్రాన్స్కో అధికారులు చేస్తున్న ఈ నిర్మాణ పనులపై ట్రాన్స్మిషన్ సిఎండి కరీంనగర్ ట్రాన్స్కో సి యు ఓ కు ఈ ప్రాంతంలో వాసులు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు.

ఈ ప్రాంత ప్రజలకు ఏదో మేలు చేస్తున్నామని ధోరణితో అధికారులు అవసరంలేని పనులను కాంట్రాక్టర్ తో చేయిస్తున్నారు ఈ రకంగా సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా ట్రాన్స్కో కు రెండు కోట్లు మిగిలించడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఈ విషయాన్ని ట్రాన్స్కో ఎండి స్వయంగా ఒప్పుకున్నారు సబ్ స్టేషన్కు కేటాయించిన స్థలంలోనే నిర్మాణం పనులు చేపట్టాలని బైపాస్ రోడ్డుపై చేస్తున్న పనులు ఆపివేయాలని కోరుతున్న వినిపించుకోవడం లేదు ఈ వ్యవహారంపై సమాచార హక్కు చట్టం ద్వారా మధుసూదన్ అనే వ్యక్తి సి ఓ దరఖాస్తు పెట్టారు స్పందన లేదు ట్రాన్స్కో ఉన్నత అధికారులు మెప్పుకోసం అవసరం లేని నిర్మాణ పనులు చేస్తూ పద్మనగర్ మధురానగర్ వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి మదర్ తెరిసా ఫౌండేషన్ ఆర్థిక సహాయం

మునగాల జనవరి 01 (వాయిస్ టుడే ) సూర్యాపేట జిల్లా మునగాల మండలం పరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన రాజారపు నరేందర్ హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నరేంద్ర తల్లిదండ్రులు కుటుంబ తగాదాల వల్ల నరేందర్ తండ్రి చిన్నతనంలోనే వీరికి దూరంగా ఉండటంతో తల్లి జయమ్మ తన తల్లి గారైన కృష్ణానగర్లో నివాసం ఉంటూ కూలి నాలి పని చేసుకుంటూ తనకున్న ఇద్దరు కుమారులను చదివించుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటుంది . పెద్ద కుమారుడైన నరేందర్ హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ తల్లికి చేదోడు వాదోడుగా ఉండేవాడు.విధి వెక్కిరించినట్టు అనే తీరుగా గత కొద్ది రోజుల క్రితం నరేందర్ ప్రమాదానికి గురై గాయాలు బాగా తగలడంతో హైదరాబాదులోని క్రితికు హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్నాడు.గత కొన్ని రోజులుగా హైదరాబాద్ క్రితికు హాస్పటల్లో చికిత్స పొందుతున్న నరేందర్ తల్లి జయమ్మ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మాకు సాయం చేయండి అని కోరడంతో వైద్య ఖర్చుల నిమితం మదర్ తెరిసా ఫౌండేషన్ చైర్మన్ మునగాల మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన షేక్ జానీ. వీరబాబు.బాబు సంబంధించిన స్నేహితుల నుండి పలు గ్రూపులలో ఆర్థిక సాయం గా 11,100 రూపాయలు అడిగి, వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరబాబు,బాబు, లక్ష్మణ్ , నాగరాజు,తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న మదర్ తెరిసా ఫౌండేషన్ వారిని పలువురు ప్రముఖులు అభినందించారు. మదర్ తెరిసా ఫౌండేషన్ సభ్యులు హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దానగుణం కలిగి ఉండాలని అలా ఉండడం వల్ల మనకు తోచిన సాయం చేసి అభాగ్యులను ఆదుకోవడంలో వచ్చే సంతృప్తి చాలా ఆనందంగా ఉంటుంది అని అన్నారు. ఇలా ప్రతిసారి ఏదో రకంగా ఎవరికో ఒకరికి సాయం అందిస్తున్న జాని గత కొద్దికాలం క్రితం జాతీయ పురస్కారం కూడా అందుకోవడం జరిగింది.



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 2 జనవరి, 2024

# బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**–కేక్ కట్ చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా....**

**–శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, కాంట్రాక్టర్లు**



వరంగల్ 1 జనవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నూతన ఆంగ్ల సంవత్సరం 2024 ను పురస్కరించుకొని సోమవారం నాడు బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా కట్ చేసి అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లు కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్ డి ఓ రమేష్, బల్దియా సీఎం హెచ్ ఓ డా. రాజేష్,హెచ్ ఓ రమేష్, డీపీఆర్ ఓ ఆయూబ్ అలీ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, డి సి పి ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కుడా సెక్రెటరీ మురళీధర్ రావు,వెటర్నరీ అధికారి డా.గోపాల్ రావు,ఈ ఈ లు శ్రీనివాస్ సంజయ్ కుమార్, జాక్ అధ్యక్షులు గౌరిశంకర్, పర్యవేక్షకులు ఆనంద్, సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



జిల్లా అధ్యక్షులుగా నవీన్



జనరల్ సెక్రెటరీగా ఈశ్వర్

కోదాడ /నడిగూడెం, జనవరి 1(వాయిస్ టుడే ప్రతినిధి.) తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం. 711 జిల్లా కార్యవర్గం ఎన్నిక సూర్యాపేట జిల్లా తెలంగాణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం హైదరాబాద్ నిర్వహించారు . సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న గోరంట్ల నవీన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న నందిగామ ఈశ్వర్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రం ప్రకటించినట్లు వారు తెలిపారు. నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులకు పలువురు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పిల్లలమర్రి కి పోటెత్తిన భక్త జనం



సూర్యాపేట: జనవరి 1(వాయిస్ టుడే ప్రతినిధి ) మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలు, చెన్న కేశవ స్వామి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం తో పాటు సోమవారం కలిసి రావడంతో పట్టణ, పరిసర ప్రాంతాలలో ప్రజలు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవాలయంలో జరుగుతున్న పూజాది కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## గిరిప్రసాద్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఏక గ్రీవ ఎన్నిక



వరంగల్ 1 జనవరి, వాయిస్ టుడే ప్రతినిధి: నూతన సంవత్సర సందర్భంగా 37 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ నగర్ కాలనీ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్, సమక్షంలో అధ్యక్ష ఉపాధ్యక్షులుగా షబ్బీర్, సమీర్ లను ఎన్నకోవడం జరిగిందని తెలిపారు జరిగిన ఎన్నికల్లో డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీకీ ఇరువురు కృషి చేశారాని కాలనీ వైస్ ప్రెసిడెంట్ షేక్ సమీరుద్దీన్ తెలిపారు , ఈ సందర్భంగా గిరి ప్రసాద్ కాలనీ వాసులు కాలనీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన షబ్బీర్, సమీర్ లను శాలువాలు కప్పి పూలదండలతో సన్మానం చేసి మిఠాయిలు పంచుకొన్నారు. కార్యక్రమం లో డివిజన్ ప్రజలంతా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారాని డివిజన్ వైస్ ప్రసిడెంట్ షేక్ సమీరుద్దీన్ తెలియజేసారు.

## రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**




తొర్రూరు, జనవరి 1 ( వాయిస్ టుడే) రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపిని ఓడించాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ తోరూర్ మండల విస్తృతస్థాయి సమావేశం కంటయపాలెం గ్రామంలో గ్రామ కార్యదర్శి మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ సమైక్యత సమగ్రతను కాపాడటమే తమ ధ్యేయమనిలి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. మతం ప్రతిపాదికన దేశాన్ని పాలించాలని చూస్తుందని, లౌకిక ప్రజాస్వామ్యానికి ఆటంకం అని వారు సందర్భంగా గుర్తు చేశారు. దేశ ప్రధానిగా ఉన్న వారు రాజ్యాంగబద్ధంగా పరిపాలించాలి కానీ మతం ప్రాతిపదికన పరిపాలిస్తుందని దానికి పరాకాష్ట అయోధ్య రామ మందిరం ప్రజా సమస్యలను గాలికి వదిలి దేశ ప్రధాని రాముని జపం చేస్తున్నాడని వారి సేవ దేశ ప్రధాని మతపరంగా రామ మందిరాన్ని స్వయంగా తానం మీదేసుకోవడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమే అని ఇలాంటి మతసత్వ శక్తులకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సోమిరెడ్డి, దర్గయ్య, సాయిమల్లు, బోరా స్వామి, కంటయపాలెం గ్రామ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, శంకర్ కాయల ఎల్లయ్య, మమత ,మనేమ్మ, ప్రమీల, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

**–పేదలకు అన్నదానం**

తొర్రూరు, జనవరి 1(వాయిస్ టుడే): అన్నదానం మహాదానం అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో ఆత్మసంతృప్తి గా ఉంటుందని పద్మ కిరాణం నిర్వాకుడు వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రజలకు తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ప్రతి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మొబైల్ వాటర్ వెహికల్ ను ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న దొడ్డ శీను ను పలువురు అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దొంగరి శంకర్, దొడ్డ సునీత, నంగునూరు నాగన్న, శశి కుమార్, రుచిత, అనుష, మారుపెల్లి రవి, నిమ్మల చరణ్, రవి, శేఖర్, విజయ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.





## అమరవీరుల ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలి: సిపిఎం

సూర్యాపేట/నూతనకల్ : జనవరి1 (వాయిస్ టుడే ప్రతినిధి) అమరవీరుల ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యంలు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని శిల్పకుంట గ్రామంలో అమరవీరులు పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్య 10వవర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపాల ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరంనివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకామ్రేడ్ పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్యలు శిల్పకుంట్ల గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. నేటి యువత నాటి అమరవీరుల స్ఫూర్తితో పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోట్ల లింగయ్య, బొజ్జ శ్రీను, సామ వెంకట్ రెడ్డి, బత్తుల సోమయ్య, గజ్జల కృష్ణారెడ్డి, కూసు సైదులు, గజ్జలశ్రీనివాస్ రెడ్డి,బాణాల విజయ్ రెడ్డి,తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



**సూర్యాపేట జిల్లా, కోదాడలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు నివాసంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పక్కన చంద్రరావు సతీమణి, గుండపునేని నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.**

**- వాయిస్ టుడే ప్రతినిధి కోదాడ**



**సూర్యాపేట జిల్లా, కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు. (వాయిస్ టుడే ప్రతినిధి కోదాడ)**



**సూర్యాపేట జిల్లా, కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కోదాడ & హుజూర్ నగర్ సర్కిల్స్ పరిధిలోని డి.ఎస్.పి , సి ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మావతి రెడ్డి కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.**

**(వాయిస్ టుడే ప్రతినిధి కోదాడ)**



## నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట నియోజక వర్గ మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన చెన్నారావు పేట మండల మాజీ అధ్యక్షులు గాదె భద్రయ్య న్యాయవాది మోటురి రవి,అంగోత్ వీరసింగ్ ధర్మ తండా సర్పంచ్ బానోతు గణేష్ నాయక్ తదితులున్నారు.

## మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

తొర్రూరు:లిజనవరి 1(వాయిస్ టుడే): డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. చిన్నాపెద్దా ఉత్సాహంగా ఆడిపాడారు. యువతీ, యువకులు అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఇండ్ల నుంచి బయటకు వచ్చి పరస్పరం న్యూ ఇయర్ విషెస్ చెప్పుకొన్నారు. మిఠాయిలు పంచడంతోపాటు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బైక్‌లపై తిరుగుతూ సందడి చేశారు. డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ మైమరిచిపోయారు. 2024ను ఆహ్వానిస్తూ ఇంటి ముంగిళ్ళలో మహిళలు ముగ్గులు వేశారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతులు చేసిన నృత్యాలు ఆద్యంతం అలరించాయి. పట్టణంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఒక్కచోట చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





## ఆర్థిక సహాయం అందజేత

కోదాడ/ నడిగూడెం: జనవరి1( వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి మందిర, భోజనశాల నిర్మాణం కొరకు నడిగూడెం మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ అట్లూరి శ్యామసుందర్ రెడ్డి ,విజయ లు రూ.25000/-విరాళము అందజేసినారు. శ్రీ షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య ధన్యవాదాలు తెలియజేశారు. దాతలను ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు అభినందించారు.

# ఓరుగల్లులోని ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు అందిస్తాం

### -శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ఏకలి రాఘవులు



వరంగల్ 1జనవరి (వాయిస్ టుడే ప్రతినిధి) శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య శ్రీరాముని పూజిత అక్షితలు నేటి నుండి ప్రపంచవ్యాప్తంగా వితరణ కార్యక్రమం లో భాగంగా వరంగల్ మహా నగరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్కలి రాఘవులు సమక్షంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యకారిణి సదస్సులు పోచమ్మ మైదాన్ పోచమ్మ టెంపుల్ వద్ద సోమవారం నాడు ప్రారంభించారు. కార్యక్రమం లో 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ తో కలిసి గడపగడపకు ఇంటింటికి అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలు వితరణ చేశారు . ఈ సందర్భంగా ఎకలి రాఘవులు శ్రీరామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక నగరాలు, పుణ్య నగరాలు అయోధ్య, మధుర, మాయ( హరిద్వార్) కాశి, కాంతి అవంతిక( ఉజ్జయిని) అని ఉద్ఘాటించారు. ధర్మం మూర్తీభవించిన స్వరూపం శ్రీ రామచంద్రుడు జన్మించిన ప్రదేశం అయోధ్యలో జనవరి 22వ తేదీ 8000 మంది సాధుసంతులు, ఆధ్యాత్మికవేత్తలు, భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి భవ్యమైన అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొంటారని తెలియజేశారు.

అయోధ్య రామాలయం కోసం 65 కోట్ల మంది ధనం దానం చేశారు. అయోధ్యలో పూజించబడినటువంటి అక్షింతలు ప్రతి ఇంటికి ప్రతి గడపకు ఆ శ్రీరామచంద్రుడు అక్షింతల రూపంలో మీ ఇంటికి వస్తున్నారని అన్నారు. 500 సంవత్సరాల క్రితం మన రామాలయాన్ని కూల్చారు, నేడు జనవరి 22వ తేదీ మన బాలరామునికి భవ్యమైన మందిరం ఏర్పాటు చేసుకుంటున్న వేళ దేశ సమైక్యతను చాటాలని ప్రతి దేవాలయం, ప్రతి ఇల్లు అయోధ్య రామ మందిర వేడుకలు ఎలా అయితే జరుపుకుంటున్నాము మన ఇళ్లల్లో కూడా అలా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో, 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్, విశ్వహిందూ పరిషత్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు నేలకొండ భాస్కరరావు, వరంగల్ మహా నగర అధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్ రెడ్డి గారు, మహానగర కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్, విభాగ కార్యదర్శి నందాల చందర్ బాబు, తవుటం గోపి పోకల వెంకటరమణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




## దేవుడు కొలువై ఉన్నాడు అక్షితల అందజేత, నగర సంకీర్తన

### -ఖండ సంగ సంచాలకులు మోతే సమ్మిరెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఖండ సంగ సంచాలక్, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు మోతే. సమ్మిరెడ్డి బృందం తాత ఐలోని పొలబోయిన మురళీదర్ అయోధ్య రమాజన్మ భూ తీర్థ క్షేత్ర సంయోజకులు భజరంగ్ జిల్లా కార్యదర్శి మాల్యాల రవి వి ఎచ్ పి అధ్యక్షులు జగదీశ్వర్ జిల్లా ధర్మ జాగరణ తాళ్లూరి వీర వసంత రాజు ధర్మ ప్రచార ప్రముక్ ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ మందిరములో తీర్థ కలశములతో పూజాదికాలు చేసుకొని అక్కడి నుండి వచ్చిన అక్షితలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు ముడుంబాయ్ శ్రీ రామనుజయ చార్యులు సమక్షంలో పూజాదికాలు చేసిన అనంతరం నర్సంపేట గ్రామ భక్తులు మహిళల సమక్షంలో గడప గడపకు అక్షింతలు అందజేయలని ఆలయం నుండి అక్షింతలు, శ్రీరామ దృశ్య మాలిక చిత్ర పటం, పట్టుకొని బ్యానర్ తో పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అని అందరు భజన చేస్తూ కాషాయం జెండాలు పట్టుకొని కాళీ నడకన పుర వీధుల్లో నడుస్తూ శివాంజనేయ స్వామి ఆలయం, సుభాష్ విగ్రహం గుండా మెయిన్ రోడ్ రహదారి బస్టాండ్ సెంటర్ వరంగల్ రోడ్ నుండి అంగడి సెంటర్ మీదుగా పాఖాల్ రోడ్ అంబెడ్కర్ సెంటర్ నుండి పోలీసు స్టేషన్ నుండి పోస్టాపిసు మీదుగా మళ్ళీ తిరిగి ఆలయం నకు వచ్చి అందరూ బాధ్యులు శ్రీరామ చిత్ర పటము, అక్షింతలు అందజేసి బాధ్యులకు ఇంటింటికి సందర్శించి వచ్చే జనవరి 22 న ప్రతిష్టా మహోత్సవం రోజున ఎవరి ఇంట్లో వారు పూజాదికాలు చేసుకొని జై శ్రీరామ్ జై శ్రీరామ్ అని భజన చేస్తూ హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలని గత శతాబ్ద కాలంలో మన భారతావని అయోధ్య శ్రీ రామ జన్మభూమి ఎన్నో కోర్టు వ్యవహారాల్లో సమస్యలను ఎదుర్కొని, కర సేవకుల త్యాగం ఎట్టకేలకు ఆలయ నిర్మాణం ప్రతిష్ట, అనంతరం దర్శన భాగ్యం కలగడం మన పూర్వ జన్మ సుకృతం అని దైవం మాణుశ రూపేన అని శ్రీరామచంద్రుడు దైవం విశ్వమంత ఉన్నాడని విహెచ్పి ప్రతినిధి శ్రీ మోతె సమ్మిరెడ్డి గారు పిలుపునిచ్చారు, పాల్గొన్న అందరికి ధన్యవాదాలు చెప్పారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది బాలెనే.సర్వేశం, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, గ్రామ పెద్దలు వేముల.సాంబయ్య, పాలయి.రవి, లక్ష్మన్ బాబు, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు నర్సంపేట ప్రచారక్ బాధ్యులు దాస్యం రంగనాథ్ స్వామి, వికాస తరంగిని బాధ్యులు, కృష్ణా రావు, శ్రీధర్, రేణుక, లక్ష్మీ, రమాదేవి, మహిళలు తదితరులు, భజరంగ్ దళ్ సభ్యులు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు..

## సింగరేణి ప్రధాన కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే టు డే జనవరి1 : సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో తేదీ 01.01.2024 న నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్ (ఈ & ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిధులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు డైరక్టర్(పి& పి) జి.వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు మరియు కాంట్రాక్టు కార్మికులకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ముఖ్యముగా 2023 సంవత్సర ఎన్నికలలో ఎన్నిక కాబడిన గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలకి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరి సమిష్టి కృషితో 2022-23 సంవత్సరములో 2021-22 ఉత్పత్తి చేసిన లక్ష్యం కంటే ఎక్కువ ఉత్పత్తి సాధించి లాభాలబాటలో పయనిస్తూ, జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు పొందామని, అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరములో కూడా నూతన బొగ్గు బావులను ప్రారంభించుకోని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఈఏడాది కూడా మనకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా సాదిస్తూ ,'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని, సింగరేణియులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యలతో, సుఖ శాంతులతో వర్థిల్లాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు.

అనంతరం సింగరేణి సంస్థ సాధించిన అభివృద్ధి, పర్యావరణము - పచ్చదనము మరియు సంక్షేమం పై చిత్రమాలికతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సంస్థ డైరెక్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ ఈ & ఎం డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ , డైరక్టర్(పి& పి) జి.వేంకటేశ్వర రెడ్డి తో పాటు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కె. బసవయ్య, జిఎం (సిపిపి) జక్కం రమేష్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు , కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.విజయ్ భాస్కర్ రెడ్డి కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంధి మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



## భీమా కోరేగావ్ 206వ శౌర్య దినోత్సవం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 1 : భైంసాలోని రాహుల్ నగర్ మైత్రేయ బుద్ధ విహార్ లో సోమవారం రోజున బిఎస్ఐ భైంసా శాఖ ఆధ్వర్యంలో 206 వ యుద్ధ విజయ దినోత్సవం నిర్వహించి అమరులను స్మరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే మాట్లాడుతూ.. 1818 లో భీమానది ఒడ్డున యుద్ధంలో 28 వేల మంది బాజీరావు పీష్వా సైనికులతో కేవలం ఐదు వందల మంది మహార్ సైనికులతో మూడు రోజులపాటు సాగిన భీకర యుద్ధంలో మహార్ సైన్యం విజయం సాధించారన్నారు 22 మంది మహార్ సైనికుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా నిర్మించిన ఈ స్తంభంన్ని 01/01/1927న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దర్శించుకుని విజయోత్సవాలు నిర్వహించారని గుర్తు చేశారు వేల ఏళ్ళగా తమ హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం, స్వేచ్ఛ,సమానత్వం కోసం, పరితపించి పోరాటం చేసిన ఆయోధుల శౌర్యం నేటికీ ఆదర్శం అప్పటి నుంచి ఏటా వేలాది జనం స్తంభంన్ని దర్శించుకుని విజయోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే, పరుశురాం వాగ్మారే, రాహుల్ జోందలే,ఏక్ నాథ్ బిరదే,జల్బ వానేకర్, గణేష్ హేమ్లె, బౌద్ధ ఉపాసకులు మరియు మాజీ శ్రామినర్, బౌద్ధాచార్యులు, బౌద్ధ దమ్మ అభిమానులు, సమస్త బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు,పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ను కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ జనవరి 1 వాయిస్ టుడే ప్రతినిధి: నూతన సంవత్సరాది పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు జీవో నెంబర్ 46 అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సైతం మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... మంజూరు పై హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఎంతోపాటు మంత్రి సీతక్క ను సైతం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వాకిటి శ్రీహరి తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎరుకల వెంకటేష్ గౌడ్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య నివాసం అయిన బీర్ల నిలయంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించి. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండేలా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహంతో ప్రజాపాలన కొనసాగించాలని బీర్ల అయిలయ్య ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవరుప్పల బాలయ్య. ధ్యానబోయిన మల్లేశం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి 41వ మహపూజ...

### పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేతలు...

మక్తల్ జనవరి. 01 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలో ప్రతి ఏటా జనవరి 01 వ తేదీన నిర్వహిస్తున్న అయ్యప్పస్వామి మహపూజ ఘనంగా నిర్వహించారు. 41వ మహపూజ లో భాగంగా అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు గణపతి హెూమం, 6 గంటలకు గోపూజ, ధ్వజారోహణం, 6.30కు కలశస్థాపన, 8 గంటలకు ఊరేగింపు నిర్వహించారు. కలశంను నరసింహ స్వామి, పూర్ణ మామిళ్ల శాంతి, పుష్కల పసుల రంజిత్ స్వామి ధరించి స్వామి వారి శోభా యాత్ర లో పాల్గొన్నారు. మఖ్తల్ పట్టణంలోని పురవీధుల గుండా సాగిన ఊరేగింపులో ప్రజలు స్వామి వారికి పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయంలో మహపూజలో భాగంగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, అభిషేకాలు చేపట్టారు. స్వాములు భక్తి గీతాలతో అలరించారు. దాదాపు 4 గంటల వరకు పూజలు కొనసాగాయి. చివరగా నైవేద్యం, మహ మంగళ హారతి తో మహపూజ ముగిసింది. స్వామివారికి కనకాభిషేకం నిర్వహించిన వేలంపాట ను ఉప్పర్ పల్లి పాల శేఖర్ రెడ్డి 5,18,000 కు సొంతం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు, మహపూజ దాతలను శాలువా కప్పి సత్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రకాంత్ గౌడ్, సిద్ధార్థ రెడ్డి. లశక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్ గౌడ్.మహిపాల్ రెడ్డి, బి. మధుసూదన్ రెడ్డి. నిజాం పాషా తనయుడు జుబేర్ పాషా.కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, గురు స్వాములు అనిల్ స్వామి, శ్రీధర్ గౌడ్, అనిల్ గౌడ్, జగదీష్ రెడ్డి, శ్రీధర్ కుమార్, నీల గౌడ్, సిద్దు. రవీందర్ రెడ్డి, సిద్దూ, ఇతర స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# తస్య ఫ్యాషన్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 8 లో తస్య ఫ్యాషన్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరై వారి చేతుల మీదుగా నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు.అనంతరం షాపు యజమానులు నిరీష మౌనికాలను అభినందించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో స్వయం ఉపాధిలో ముందుండాలని వారు కొనియాడారు. షాపు యజమానులు నిరీష మౌనికలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని రాగిడి లక్ష్మారెడ్డిని పుష్పగుచ్ఛాలి ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, జనవరి 2, 2024




## సింగరేణి కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ వారి
# నూతన సంవత్సర వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి1:** సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో తేదీ 01.01.2024 నాడు కార్పొరేట్ పరిధిలోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు పని చేసే జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు కలిసి లో 2024 నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు డైరెక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ సింగరేణియులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్య లతో, సుఖ శాంతులతో వర్ధిల్లాలని 2024 లో నిర్ధేషించుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు డైరెక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డితో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు, జిఎం (సెక్యూరిటీ) బిఆర్.ధీక్షితులు, జిఎం(ఎడ్యుకేషన్) ఎన్.వేంకటేశ్వర రావు, సూపర్ బజార్ ఎండి పి.సామ్యూల్ సుధాకర్, ఏజిఎం(పర్సనల్) లు కే.శ్రీనివాస రావు, బెనెడిక్ట్ నికోలస్, ఇతర అధికారులు, ఉద్యోగులు మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నా రు

## 2 నుంచి 6తేదీ వరకు
# యధావిధిగా ప్రజాపాలన
### జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి1:** జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు యథావిధిగా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు ప్రజల నుండి ప్రభుత్వం నిర్దేశించిన పథకాల యొక్క దరఖాస్తుల స్వీకరించాలని ఆమె సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్లో నమోదులు చేయాలని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతి, మున్సిపాలిటీలల్లో గ్రామ సభలు నిర్వహించాలని చెప్పారు. రెండు రోజులు ప్రభుత్వ సెలవులు తదుపరి గ్రామ సభలు నిర్వహిస్తున్నందున దరఖాస్తు చేయడానికి ప్రజలు అధికసంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదని, మహిళలకు, వయో వృద్దులకు, దివ్యాన్గులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. దరఖాస్తులు పూరించుటకు హెల్ప్ డెస్క్ లు, నియమించిన ఇతర ప్రభుత్వ సిబ్బంది ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని చెప్పారు. దరఖాస్తు నిశిత పరిశీలన చేయాలని పూరించని ఖాళీలుంటే సమగ్ర సమాచారం తెలుసుకుని పూరించాలని కలెక్టర్ సూచించారు.

## రాముల వారి అక్షింతలను
# సోన్ గ్రామంలో శోభయాత్ర




**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) సోన్:** మండలంలోని సోన్ గ్రామంలో ఉన్న వెంకటేశ్వర ఆలయం నుండి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన రాముల వారి అక్షింతలను సోన్ గ్రామస్తులకు అప్పగించడం జరిగింది. లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి నుండి మండలంలోని ప్రతి ఇంటికి ఈ అక్షింతలను చేర్చడం జరుగుతుందని, జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే రాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కోసం భారత దేశ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పిలుపు మేరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ నరేష్ వెంకట్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## మోతే గ్రామంలో పొలం గట్టుపై నడుచుకుంటూ వెళుతుండగా కాలుజారి పడి ఓ రైతు మృతి



**దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి జనవరి 1, సిద్దిపేట జిల్లా:** అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో చిత్రమైన స్వామి రోజు మాదిరిగానే నిన్న ఆదివారం మధ్యాహ్నం గ్రామ సమీపంలో ఉన్న పొలం వద్దకు వెళ్లాడు రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో చిత్రమైన స్వామి కొడుకు చిత్రమైన బాబు పొలం వద్దకు వెళ్లి చూడగా తన తండ్రి స్వామి పొలంలో పడి మృతి చెంది ఉన్నాడు పొలం గట్టు మీద నుంచి వెళ్తున్న గ్రామంలో కాలుజారి పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు మృతుని కుమారుడు బాబు ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భువనేశ్వర్ వెల్లడించారు.

# 120 కేజీలు 30 లక్షలు విలువ చేసే గంజాయి ని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి1:** 28_12 _2023 ఉదయం 10 గంటల సమయంలో ka38a3677 అను నెంబర్ గల వాహనం ట్రక్కు లో నిషేధిత గంజాయిని తరలిస్తుండగా విశ్వాసనీయ సమాచారం మేరకు టేకుల పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాన్ని తనిఖీలు నిర్వహించడం జరిగింది పోలీసులు వాహనం తనిఖీలు చేస్తున్నట్లు తెలుసుకున్న నిందితుడు నిషేధిత గంజాయి ఉన్న తన వాహనాన్ని పెట్రోల్ బంకు ఎనుక వైపు వదిలి పారిపోయాడు అప్పటినుండి అట్టి వాహనం అక్కడ అనుమాన స్పందనంగా ఉన్నట్లుగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ రమణారెడ్డి ka 38a36 77 అను నెంబర్ గల వాహనాన్ని పంచుల సమక్షంలో చొదా చేయగా అందులో ఉన్న మూడు ఇనుప బీరువాలను గ్యాస్ కట్టర్ ద్వారా తెంచి చూడగా ఒక బీరువా ఖాళీగా ఉండి రెండో బీరువాలో గంజాయి ప్యాకెట్లను




గుర్తించడం జరిగింది ఈరోజు సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో ఎస్పీ డాక్టర్ వినీత్ జి మాట్లాడుతూ సుమారుగా 120 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది పట్టుబడిన గంజాయివిలువ 30 లక్షల విలువ ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్ విలేకరుల సమక్షంలో తెలిపారు వాహనం ఎవరి పేరు మీద ఉందని విచారించగా మహమ్మద్ షకిల్ పాషా బీదర్ కర్ణాటక రాష్ట్రం అను పేరుమీద రిజిస్టర్ అయి ఉందని తెలిసింది మహమ్మద్ షకిల్ పాషా ను విచారించగా తాను కొద్ది రోజుల క్రితం తనకు తెలిసిన మజార్ డ్రైవర్ అయిన అనే వ్యక్తికి కిరాయి ఇచ్చినానని తెలిపినాడు పరార్ లో ఉన్న మజార్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేస్తున్నామని తెలిపారు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలను రావణ చేసే విషయంలో తెలంగాణ రాష్ట్రం కఠినమైన చర్య తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు ఈ మత్తు పదార్థాల వల్ల కళాశాలలో స్కూళ్లలో చదువుతున్న పిల్లలు తమ అమూల్యమైన భవిష్యత్తుని బలి చేసుకుంటున్నారని ఇటువంటి మత్తు పదార్థాలు రావణ విషయంలో ఎవరికి తెలిసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో డిఎస్పీసిఐ ఎస్ఐలు పాల్గొన్నారు.

## నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం
### ముఖ్యఅతిథిగా విచ్చేసిన చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, జనవరి 01 (వాయిస్ టుడే):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ ఐఐసీటీ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, వినాయక మండపాన్ని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ యాసారం మహేష్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి,ఏంపల్ల అనంత రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కో- ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి,నాయకులు బండారి రవీందర్,పప్పుల అంజిరెడ్డి, బోడిగే కృష్ణ గౌడ్,శ్రీధర్ రెడ్డి,జావీద్ ఖాన్,రఘువర్ధన్ రెడ్డి,బండి శ్రీరాములు,జోగిరెడ్డి, కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకి యాదాద్రి ఆలయ లడ్డు ప్రసాదాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
### రేవంత్ రెడ్డికి యాదాద్రి ఆలయ వేద పండితుల ఆశీర్వాదం



**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆత్మీయంగా కలిసిన దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి సంబంధించిన వేద పండితులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డికి అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో,ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల పై చర్చించారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం

**నిజామాబాద్:** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ డివిజన్ పరిధిలో మొత్తం 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 750 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించడం జరిగింది. ఇందులో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ముగ్గురు ఏసీపీలు సిఐలు, ఎస్సైలు 32 మంది, నాలుగు స్పెషల్ పార్టీలు మరియు పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. **- ఎస్. జయ్ రామ్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ .**

# దేశాయి పల్లికి అయోధ్య రామ మందిర అక్షింతలు
### ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు



**వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 1:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశయిపల్లి కి అయోధ్య రామ మందిర అక్షింతలు చేరుకోగా గ్రామ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, ఏంపిటి సి కోంకటి శిరీష లు స్వాగతం పలికి గ్రామ పంచాయతీ నుండి పంచముఖ హనుమాన్ ఆలయం వరకు తీసుకెళ్లగా పురోహితులు పురాణం శ్యామ్ అధ్వర్యంలో లో మహిళలు మంగళ హారతులతో , డి జె తో గణ స్వాగతం పలుకుతూ ర్యాలీ గా వెళ్లారు.అయోధ్య రామ మందిర అక్షింతల శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు ఉన్నారు సర్పంచ్ ఒంటేల గోపాల్ రెడ్డి, ఎంపిటిసి కొనుక్కటి శిరీష, మధుకర్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,ఏమిరెడ్డి మల్లారెడ్డి, మనేరు లచ్చిరెడ్డి, మాడిషెట్టి గంగయ్య,పెండ్యాల అనిల్ రెడ్డి,కళ్యాణం అనిల్,నిమ్మ వినోద్ రెడ్డి,ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి,పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, బత్తిని హరీష్,సంది శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు.

# ఐక్యతతో ముందుకు సాగాలి
### ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి.. మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**మెదక్:** మున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి సూచించారు. సోమవారం స్థానిక పిట్లం బేస్ సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగపతి మాట్లాడుతూ.. మున్నూరు కాపుల సంఘటితంగా ఏకమైతే ఉండే ప్రయోజనాలను, ఐక్యతతో ఉండాల్సిన అవశ్యకతను వివరించారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కానుగు రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు కొంగటి గట్టేష్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆది బలరాం, బట్టి రమేష్, కోశాధికారి మెరుగు రాజు, ఆయా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కుల్ల నర్సింలు, కొంగటి మల్లేశం, గందె అనిల్, కొత్త దశరథం, కాస యాదగిరి, ఆకుల రవి, సింగంశెట్టి తిరుపతి, మధు, తూర్పు శ్రీనివాస్, సంగాయిపేట కృష్ణ, గాజుల సురేష్, రమేష్, కామాటి కృష్ణ, చల్లా రాహుల్, రాజుతో పాటు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జానకంపేటలో వికసిత భారత్ సంకల్ప యాత్ర
# సంక్షేమ పథకాల రైతులకు అవగాహన సదస్సు





**బోధన్, వాయిస్ టుడే:** ఎడపల్లి మండలం జానకంపేట గ్రామం లో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో వికసిత భారత్ సంకల్ప యాత్ర భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వారికి వివరించి తెలపడం ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని జానకంపేట సర్పంచ్ వెల్మల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదల కోసం కనీస వసతి కల్పన 80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత రైతు సంక్షేమలు బరోస మహిళలకు ఉజ్వల యోజన స్వచ్ఛభారత్ మిషన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ముద్ర లోన్ ప్రజలకు వివరించడం పథకాలను ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంద సంజువ్ కార్యదర్శి ప్రేమ్ దాస్ ఉప్పు సురేష్ సంజువ్ అంగ న్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ప్రజా ప్రతినిధులు ఈ జనగంపేట గ్రామస్తులు రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఫిర్యాదు

**నిజామాబాద్, వాయిస్ టుడే:** బోధన్ మండలం సోమవారం పట్టణ శివారులో అహ్మదాపూర్ గ్రామంలో వద్దగల కస్తూరిబా పాఠశాల పరిసరాలలో ప్రాంతాల లో మద్యం సేవిస్తూ మందు బాబుల బెడద ఎక్కువగా రాత్రి సమయంలో వాళ్ళు రాత్రి సమయంలో మద్యం సేవిస్తూ వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు సూర్య కుమార్ బోధన్ ఎస్ఐ నాగనాథ్ ఫిర్యాదు చేశారు కస్తూర్బాగా పాఠశాలలో విద్యార్థులు రాత్రి వేళ ఉంటారని అక్కడ మందుబాబులు మద్యం సేవిస్తూ విద్యార్థులకు గురి చేస్తున్నట్టు ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు తగు చర్యలు తీసుకుంటామని బోధన్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు సూర్య కుమార్ లక్ష్మణ్ చౌహాన్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

